
# జిగోలో



నన్నెవరైనా 'జిగోలో' అంటే నాకిష్టముండదు. అందుకే రావుగారు నన్ను జిగోలోగా వర్ణించాడని వినగానే ముఖం చిట్లించుకొన్నాను. కానీ రాధాదేవి అదేమీ పట్టించుకోకుండా తన ధోరణిలోనే మహదానందంగా చెప్పుకుపోతోంది....

"అప్పుడాయన మొహం చూడాలి. జేవురించింది అంటారే, అలా ఉంది. 'ఏమిటి నీ జిగోలోగాణ్ని కూడా నా ఖర్చు మీద దేశాలన్నీ తిప్పాలా?' అంటూ అరిచారు. దానికి నేనేమీ చలించలేదు. అతికూల్‌గా 'మీ ఖర్చు మీదకాదు, రజనికి ఎవరు ఖర్చు పెడుతున్నారో వాళ్ళ ఖర్చు మీదే' అన్నాను.

దెబ్బకి నీరసపడిపోయేరు. మళ్ళీ పుంజుకొని "రజని అంటే నా పర్సనల్ సెక్రటరీ. కంపెనీయే భరిస్తుంది. 'నా పెళ్ళాం రంకు మొగుడిక్కూడా ఖర్చు పెట్టండి' అంటే కంపెనీ వాళ్ళు ఒప్పుకొంటారా?"

అంటూ కచ్చగా వాదన మొదలెట్టేరు. నేను ఖరాఖండీగా చెప్పేసాను– "చూడండి. యూరోప్ ట్రిప్పులో మీతో బాటు రజనిని కంపెనీ అఫీషియల్‌గా పంపిస్తోంది. పెర్క్ క్రింద భార్యగా నన్నుకూడా ఎలా చూస్తోంది. కాని మీరిద్దరూ ఝుమ్మని తిరుగుతుంటే నేనేం చెయ్యాలని మీ ఉద్దేశ్యం? అందుకే కిషన్‌ని కూడా తోడు తీసుకెళతానంటున్నాను. అతని ట్రిప్పు ఖర్చు ఎక్స్‌పోర్టరు దగ్గరే లాగుతారో, ఇంపోర్టర్ దగ్గరే గుంజుతారో, లేకపోతే అతనేదో కన్సల్టెంట్ అని చెప్పి కంపెనీ దగ్గరే ఒడేస్తారో అది మీరు చూసుకోండి. దట్సాల్' అని చెప్పేశా. వచ్చే నెల ఈ పాటికి మనం లండన్, పారిస్ అంతా తిరిగేస్తూ ఉంటాం. వాహ్! ఆర్ యూ నాట్ హేపీ!?" అంది రాధాదేవి నా భుజాలమీద చేతులేస్తూ, ముఖంలో ముఖం పెట్టి.

నా ఆనందం నా మొహంలోనే కనబడుతోంది గాబోలు, సమాధానం కోసం ఆగకుండా పెదాలు కలిపి, వాటేసుకొంది. నా చేతులు అప్రయత్నంగానే ఆమె జఘనాన్ని చుట్టివేసి, మంచం మీదకు ఆమె శరీరాన్ని చేర్చాయి. ఆమె నా చొక్కా గుండీలు విప్పుతుండగా, ఇందాకటి నుంచీ మనస్సులో ఉన్న ముల్లు బయటకు తొంగిచూసింది.

"నన్ను జిగోలో అనడం ఏమిటి బొత్తిగా? జిగోలో అంటే ఏమిటో తెలుసా?– డబ్బుకోసం తనకన్నా పెద్దదైన స్త్రీతో తిరిగేవాడు. నేనేమైనా డబ్బుకోసం నీ వెంట పడ్డానా?" అన్నాను పక్క మీద లేచికూచుని. రాధాదేవి తన చేతులు రెండూ తలకింద పెట్టుకుని నన్ను చాలా పరీక్షగా చూసినట్టు ఎగాదిగా చూసింది. చిలిపితనం కనబడనీయకుండా నవ్వు ఆదిమిపెట్టి, "చూడు మిస్టర్ కిషన్, నువ్వింకా చిన్నవాడివి. పనులు సాధించుకొనే విద్య నీకింకా తెలీదు. నీకు బాగా తెలిసిన విద్య ఒక్కటే ఉంది. ఆ విద్య ప్రదర్శించు ఇప్పుడు" అని పకపక నవ్వుతూ, లేచి నన్ను తనపైకి లాక్కుంది.

నా పేరు కిషన్ కాదు, ప్రశాంత్. రాధాదేవి అలా పిలుస్తుంది. ఒరిజినల్ రాధ కృష్ణుడి కంటె ఎంత పెద్దదో తెలియదు కానీ, ఈమె మాత్రం నాకంటె ఇరవై యేళ్ళు పెద్దది. ఏడాది క్రితం అడ్వర్‌టైజింగ్ ఏజన్సీస్ ఆఫీసులో ఆమె చాంబర్లో మొదటిసారి ఆమెను చూసినప్పుడు వయసు నలభై యేళ్ళలోపే వుంటాయనుకొన్నాను. కానీ అప్పటికే ఆమెకు నలభైనాలుగుట. ఏకాంతంలో ఎంతో చిలిపిగా, సెక్సీగా కనిపించే ఆమె ఆఫీసులో హుందాగా, దర్జాగా, దర్పంగా కనబడుతుంది.

అందుకే ఆమె దగ్గరకు నేను ఫ్రీలాన్స్ ఫోటోగ్రాఫర్‌గా ఫోటోలు తీసుకెళ్ళి చూపించడానికి వెళ్ళినప్పుడు చాలా నెర్వస్‌గా ఫీలయ్యేను. ఒక్క చూపుతోనే ఫోటోగ్రఫీలో నా నైపుణ్యాన్ని ఆమె కనిపెట్టింది – 'మంచి కెమెరాతో తీస్తే ఎఫెక్ట్ ఇంకా బాగా వచ్చేద'ని వ్యాఖ్యానించింది. వివరించాను – నా మధ్యతరగతి నేపథ్యాన్ని, నిరుద్యోగాన్నీ, సిటీలో ఒంటరి జీవితాన్నీ, ఫోటోగ్రఫీ హాబీని కూటి కోసం ఉపయోగించుకోవడాన్నీ! ఆమె శ్రద్ధగా వింది. మంచి కెమెరా కొనడానికి లోన్ ఇప్పించింది. తన కంపెనీ నుండి నాకు నెలకు మూడువేలు ఆదాయం వచ్చేటట్టు కాంట్రాక్టు కుదిర్చింది. వాళ్ళాయన మేనేజింగ్ డైరెక్టర్‌గా వున్న కార్పొరేషన్ నుండి పబ్లిసిటీ వర్కు, ముప్ఫైవేల రూపాయల పని ఇప్పించింది ఒకసారి.

నాకు నెలకు ఆయిదారు వేల రూపాయల ఆదాయం వస్తోందంటే దానికి కారణం ఆవిడ పేట్రనేజ్ మాత్రమే. దాని కోసమే నేనామెకు పడక సుఖాలను అందిస్తున్నాననడం తప్పు. నిజానికి మా ఇద్దరి మధ్య వారధి కళాభిరుచే. నాకు కళ సహజంగా వచ్చింది. ఫోటో ఇలా తీస్తే బాగుంటుందనిపిస్తుంది, తీసేస్తాను. కానీ ఆమె కళను అధ్యయనం చేసిన మనిషి, నేను తీసిన ఫోటో ఎందుకు బాగుందో, ఏ ప్రసిద్ధ చిత్రం పోలికలు దానిలో కనబడుతున్నాయో, లైటింగ్‌లో తేడాలుంటే ఎంత పాడయి ఉండేదో అన్నీ తర్కించి విశదీకరించేది. అందుకే ఆమెంటే గురుభావం నాకు. ఆమె అన్నివిధాలా నాకంటే పై మెట్టులో ఉన్నప్పుడు వేరే భావం ఎలా ఉంటుంది? ఆమె బిజినెస్ ఎడ్మినిస్ట్రేషన్‌లో గోల్డ్‌మెడల్ సంపాదించింది. స్వంతంగా ఆడ్వర్‌టైజింగ్ సంస్థ పెట్టి లక్షలు సంపాదిస్తోంది. భర్త ఉన్నతోద్యోగి. పిల్లలిద్దరూ డెహ్రాడూన్‌లో రెసిడెన్షియల్ స్కూల్లో చదువుతున్నారు. చాలా పెద్ద పెద్ద క్లబ్బులలో సభ్యురాలు.

అందుకే ఆమె ఓ రోజు సాయంత్రం ఒక హోటల్ డిన్నర్‌కి ఒంటరిగా రమ్మని ఆహ్వానిస్తూ ఆమె చూసిన చూపుకి తబ్బిబ్బు పడ్డాను. అప్పటికి మా పరిచయం జరిగి మూడు నెలలయింది. డిన్నర్ చేస్తుండగానే రాధాదేవి ఆడవాళ్ళతో నా సంబంధాల గురించి అడిగింది. నేను నిజం చెప్పేసాను - అప్పటికే నలుగురు ఫ్రెండ్స్‌తో శారీరకంగా కలిసినాననీ, నిరుద్యోగం కారణంగా ఎవరూ నన్ను పెళ్ళి చేసుకోవడానికి సిద్ధపడలేదనీ!

ఆమె చిరునవ్వు నవ్వింది. నవ్వుతూనే- "ప్రశాంత్! ఒకసారి మనం సెక్స్ అనుభవిద్దామా" అంది. నాకది జోక్‌గా తీసుకోవాలో, సీరియస్‌గా తీసుకోవాలో తెలియలేదు. జవాబివ్వకుండా ఆమె ముఖంలోకి చూస్తూ ఉండిపోయాను. ఆమె నవ్వు ఇగిరిపోయింది. కళ్ళలో నీళ్ళు తిరుగుతుంటే -

"దీనికీ ఈ వయసులో కూడా సెక్స్ కావల్సి వచ్చిందా అనుకొంటున్నావా. లీవిట్" అంది. కంఠంలో దృఢత్వం తెచ్చుకుంటూ.

నేను చటుక్కున ఆమె చెయ్యి పట్టుకొన్నాను. "మేడమ్, ప్లీజ్ అలా మాట్లాడకండి. మీరు నాకు ఎంతో ఉపకారం చేసారు. నేను...."

ఆమె అహం దెబ్బతింది. "ఆ ఉపకారాలకీ దీనికీ సంబంధం లేదు. నేను నీకు శారీరకంగా కావాలనుకొంటేనే, నువ్వు కూడా ఎంజాయ్ చేస్తానంటేనే మనం కలుద్దాం. నాకు 'చారిటీ' అక్కర్లేదు" అంది రోషంగా.

పరిస్థితి చక్కదిద్దడం నా వంతయింది. "మేడమ్, అర్థం చేసుకోండి. నేను మిమ్మల్ని ఆ దృష్టితో ఎప్పుడూ చూడలేదు. మీరు ఒకసారి వచ్చే ఆదివారం మా రూముకి రండి. అక్కడే ఇంటిమేట్‌గా మాట్లాడుకుందాం. తక్కిన విషయాలు వాటంతట అవే జరుగుతాయి" అన్నాను.

తక్కిన విషయాలు వాటంతట అవే జరిగాయి. ఆమె సాదా కాటన్ చీర కట్టుకొని మా రూముకి వచ్చినప్పుడే నా మనస్సు ఝల్లుమంది. మా మడత మంచం మీద విశ్రాంతిగా ఆమె వాలినప్పుడు ఆమె అవయవాల పరిపూర్ణత్వం ఇన్నాళ్ళు నా ఫోటోగ్రాఫర్ కళ్ళకు ఎందుకు కనబడలేదా అని ఆశ్చర్యపడ్డాను. మనం మానసికంగా ఏర్పరచుకొన్న అవరోధాలే వాటికి కారణం అనుకుంటాను. రాధాదేవిని ఇంతకాలం ఒక ఇంటలెక్చువల్‌గానే చూసాను. కానీ ఇప్పుడు చూసే జాణతనం ఎక్కడ దాగి వుందో! కావలసిన అనుభూతిని నిస్సిగ్గుగా కోరి సాధించగల ఆమె ఆధికారం, మగవాడి బలహీన క్షణాలని ఎరిగి ఓపికతో పునరుద్రేక పరచగలిగిన ఆమె ప్రౌఢతనం- అలసటెరుగని నా ఆరోగ్యం, యవ్వనం, నా పూర్వానుభవం - అన్నీ కలిసి మా రతిక్రీడను రక్తి కట్టించాయి.

సేదతీరే సమయంలో నన్ను తనవైపుకి తిప్పుకుని "ముసలి భర్తవద్ద సుఖం పొందలేని పడుచు పెళ్ళాం పక్కలో పరోపకార బుద్ధితో దూరిన పక్కింటి కుర్రాడిలా ఫీలవుతున్నావా?" అంది.

నేను బిత్తరపోతే, ఫకాలున నవ్వి "గుర్తుంచుకో, నీది పరోపకారబుద్ధీ కాదు, నేను పడుచుదాన్నీ కాదు, మా ఆయన నపుంసకుడూ కాదు" అంది మళ్ళీ.

నపుంసకుడు కాకపోయినా, నారీహృదయం తెలియని వాడేమోననుకున్నాను. మన సమాజంలో, సాహిత్యంలో కూడా- 'ఫిమేల్ సెన్సువాలిటీ'ని సాధారణంగా గుర్తించరు. సెక్స్‌పై అనురక్తి చూపించిన స్త్రీ అంటే దిగజారిపోయినట్టే లెక్క మనవాళ్ళకి.

నాలుగైదు కలయికల తర్వాత రాధాదేవి స్వయంగా వాళ్ళ వైవాహిక జీవితం గురించి వివరించింది. రావుగారు ఛాందసుడు కాదు; గ్రంథసాంగుడేనట. పర్సనల్ సెక్రటరీతో సంబంధం ఉందిట. అసలు గత పదేళ్లగా రాధాదేవి, రావుగార్ల మధ్య సెక్స్ క్రమంగా అంతరించి పోయిందట. ఇద్దరూ తమతమ రంగాలలో వృద్ధి చెందడంలోనే రతికేళితో సమానమైన ఆనందాన్ని అనుభవించేవారట. ఎప్పుడో తప్పనిసరిగా ఏ మేరేజి యానివర్సరీనాడైనా పట్టుబట్టి చేరువైనా ఉద్రేకం రగిలేది కాదుట. సెక్స్ లేకపోయినా అన్యోన్యంగా వుండవచ్చని ఇద్దరికీ అనిపించాక ఇక దాని గురించి మరిచేపోయారట.

మధ్యమధ్యలో రావుగారు సేల్స్‌గర్ల్స్ దగ్గర సుఖం పొందుతున్నాడని తెలిసినా రాధాదేవి 'పోన్లే,

దాన్దేముంది' అనుకునేదిట. కానీ నాలుగేళ్ళ క్రితం రావుగారు పద్దెనిమిదేళ్ళ అప్సరసలాంటి రజనిని పర్సనల్ సెక్రటరీగా వేసుకుని వారానికి రెండు, మూడు సార్లు ఇంటికి తీసుకొచ్చి అనుభవించడం మొదలు పెట్టేసరికి అసూయపడిందట, 'ఆయన అవసరం మాత్రం తీరుతోంది' అని. 'సరే తనను కదలించగలిగేవారెవరైనా వుంటే అప్పుడే చూసుకోవచ్చు' అని ఊరుకుందిట. నాతో పరిచయం కలిగిన రెండు వారాల్లోనే నిర్ణయించుకుందిట – నేనే తనకు కావల్సిన వాడినని.

రాధాదేవి మా సంబంధం గురించి రావుగారికి చెప్పినప్పుడు ముఖం చిట్లించుకున్నాట్ట కానీ ఏమీ అనలేదట. ఆయన ఎదురుగానే రాధాదేవి నాతో చనువుగానే వుండేది. ఆయన నాతో మామూలుగానే, గౌరవంగానే మాట్లాడేవాడు. కంపెనీ ద్వారా యూరోపు ట్రిప్పు ఛాన్స్ రావుగారికి రావడంతో వచ్చింది చిక్కంతా. భార్యనూ, సెక్రటరీని ఇద్దరినీ వెంటబెట్టుకు వెళ్ళడానికి కంపెనీ 'ఎలో' చేయడంతో రాధాదేవి పట్టుబట్టింది –నన్నూ వెంటబెట్టుకుకెళ్ళాలని.

"ఏమిటి, అలా ఆలోచనలో పడిపోయావు? మన తొలిపరిచయం గురించి ఫ్లాష్‌బ్యాక్‌లోకా? ఇద్దరం కలిసి ప్యారిస్ మ్యూజియంలో కళాఖండాలు చూసే ఫ్లాష్‌ఫార్వర్డ్‌లోకా?" అడిగింది రాధాదేవి, నా ఛాతీ మీద ఉంగరాలు వేలితో తడుముతూ.

"అబ్బే ఏమీలేదు. నాకు ఒకటనిపిస్తోంది. నువ్వు రావుగారితో ముందే చెప్పేస్తే మంచిది. మనం విమానం ఎక్కిన దగ్గర్నుంచీ, రజని ఆయనతోనూ, నువ్వు నాతోనూ వుంటేనే మంచిది. నువ్వు పగలంతా ఆయనతో తిరిగి, రాత్రి మాత్రం నా దగ్గరకొస్తే అదోలా వుంటుంది."

"పిచ్చి కిషన్, నేనది ఆలోచించలేదనుకున్నావా? అది ఎప్పుడో చెప్పేశా. ఆయనకి కావల్సిందీ అదే."

తన పెళ్ళాం ఎదుటివాడితో తన కళ్ళెదుటే తిరుగుతూంటే రావుగారు ఎలా ఊరుకోగలిగాడో నా మధ్య తరగతి మనస్తత్వానికి అంతుబట్టలేదు కానీ జరిగిందదే. రజనీ, ఆయనా ఆఫీసు పనికనో, షాపింగ్‌కనో తిరగడం, రాత్రి ఒకే గదిలో పడుకోవడం. నేనూ, రాధాదేవి పగలంతా మ్యూజియమ్స్, ఫ్యాషన్ షోలూ తిరగడం, తెల్లవారేదాకా మా గదిలో ఆనందపు నూతన అవధులు చేరే ప్రయత్నం చేసి, బారెడు పొద్దెక్కి లేవడం – మా రెండు జంటలూ ఒకరి జోలికి మరొకరు పోకుండా పదిరోజులు గడిపేసాం. కానీ వియన్నాలో మాత్రం రాధాదేవి, రావుగారు జంటగా వెళ్ళవలసి వచ్చింది – వాళ్ళ బంధువులను చూడడానికి.

ఆ రోజు ఉదయం పదిగంటలకు మా బెడ్‌రూమ్‌లో నేనొక్కణ్ణీ కూచుని టీవీ చూస్తున్నాను. రావుగారి బెడ్‌రూమ్‌లోంచి రజని వచ్చింది నెగ్లిజీ వేసుకుని. నిజంగా అప్సరసే. అందులోనూ ఈ దేవతావస్త్రాలలో చూస్తుంటే మరీ చూడాలనిపిస్తోంది. వస్తూనే "ఏమండీ ప్రశాంత్‌గారూ, మీకు ఇవాళ ఆటవిడుపా?" అంది కొంటెగా నవ్వుతూ.

నాకొళ్ళు మండింది, "మీకూ అంతేగా?" అన్నాను.

"అబ్బో! మాటలొచ్చే! ఈ పదిరోజుల్లో ఒక్క సారి కూడా పన్నెత్తి మాట్లాడకపోతే మాటలు రావనుకున్నాను. చేత టెక్నిక్కే కాదు, కూత టెక్నిక్కు కూడా వుందన్నమాట" అంది సోఫాలో కూలబడి.

"ఎందుకూ, రావుగార్ని రెచ్చగొట్టడానికా? వాళ్ళ భార్యతో తిరుగుతున్నందుకే మంటగా వుండి వుంటుంది ఆయనకు. ఇక మీతో మాట్లాడితే చెప్పనక్కర్లేదు...."

"అదా మీ భయం! సాయంత్రం దాకా వాళ్ళు రారుగా. ఫీల్ ఎట్ హోమ్" అంది.

రజని కవ్వించింది; ఆహ్వానించింది; చిత్రాంగి శైలిలో బెదిరించింది; చివరకు ప్రాధేయపడింది – "ఆ మేధావులిద్దరికి మానసికంగా, శారీరకంగా విశ్రాంతి నివ్వడానికి ఆటబొమ్మల్లా మనల్ని తీసుకొచ్చారు. మరి మన ఆనందం మాటేమిటి? మనం తృప్తిపడితేనే యింకొకర్ని తృప్తి పరచగలిగేది. మీ సంగతి నాకు తెలీదు. నాకు మాత్రం ఇదొక డ్యూటీలా అయిపోయింది. తృప్తి పరచడమే తప్ప తృప్తిపడడం ఎరగను. మరి నా వొంట్లో వేడి సంగతి? అది నీలాటి వాడిదగ్గరే తీరాలి. నువ్వూ నేనే సరైన జోడీ, '

'సెక్స్' అనే విషయాన్ని విశ్లేషించడానికి చక్కని కథ యిది. 'సెక్స్' అనేది 'ఫిజికల్' అని కొందరు, 'ఎమోషనల్' అని మరికొందరు, 'సైకలాజికల్' అని యింకొందరు, 'రిక్రియేషనల్' అని ఎందరో అంటుంటారు. రావు తన లేడీ సెక్రటరీ రజనితో, ప్రశాంత్ రాధాదేవితో సంబంధం పెట్టుకోవడాన్ని ఫిజికల్ యాక్టివిటీగా చెప్పుకోవచ్చు. ముసలివాడు రావు తనకి బాస్ కనుక రజని ఒప్పుకుంది, రాధాదేవి వలన తనకి వృత్తిపరంగా లాభం వుంది కనుక ప్రశాంత్ అంగీకరించాడు. కథ ముగింపులో ప్రశాంత్ స్వగతంతో మనకు ఈ విషయం స్పష్టమవుతుంది.

చిత్రమేమిటంటే వయసు వచ్చినకొద్దీ తమలోని సెక్సువల్ యిన్‌స్టింక్ట్ తగ్గిపోతుందని, భాగస్వామిని తృప్తిపరచలేక పోతున్నామన్న గిల్టీ ఫీలింగ్‌తో సైకలాజికల్ ఫ్రిజిడిటీ పెంచుకొనేది ఎందరెందరో! తమతోబాటు తమ భాగస్వామికి కూడ వృద్ధాప్యం వచ్చిందని గ్రహించరు. ఇందుకు చక్కని ఉదాహరణ రావుగారు. రతికార్యం భార్యతో అయితే సమభోగం. కానీ సెక్రటరీ వద్ద కేవలం సంభోగం. తను తృప్తి పడలేదని సెక్రటరీ బాస్ వద్ద బయటపడలేదు – భార్యలాగ!

సెక్స్ అనేది సైకలాజికల్‌గా విశ్లేషించవచ్చు. రాధాదేవి-రావు దాదాపుగా 'సెక్స్' అనే విషయమే మర్చిపోయారు. సంపాదనే ధ్యేయమైంది. ఈ తరుణంలో రావు తన లేడీ సెక్రటరీని యింటికి తీసుకొచ్చి, తన అవసరాలు తీర్చుకోవడం గమనించాక రాధాదేవి దృష్టి ఆ వైపు మళ్లింది. ప్రశాంత్ తారసపడ్డాక ఆ కోరిక పరాకాష్ఠకు చేరింది. 'భర్త అనుభవిస్తున్నాడు, తానే అనుభవించడం లేదు' అన్న సైకలాజికల్ ఫీలింగ్ ఆమెను ప్రశాంత్‌కి దగ్గర చేసింది. ప్రశాంత్ రజనితో వున్నాడన్న విషయం వినగానే రాధాదేవి అమితానందం పొందడం గమనార్హం. భర్తమీద వున్న కసి-ఆమె ఆనందానికి కారణం!

యూరోప్ ట్రిప్ రిక్రియేషనల్ అయితే, రజని ప్రశాంత్‌తో సంబంధం పెట్టుకోవడం 'ఎమోషనల్'గా పేర్కొనవచ్చు. వయసులో వున్నప్పుడు చూపుల తూపులే చాలు ముగ్గులోకి దించడానికి. కానీ వృద్ధాప్యం వచ్చాక వ్యవధి తీసుకుంటుంది. ఇటువంటివారు శృంగారపరమైన సంభాషణలు, దృశ్యాలు చూసి ఉత్తేజితులవుతారు. అందుకే రావు ప్రశాంత్‌ను ఆ కోరిక కోరడం.

వీటన్నిటినీ మించి ఈ కథలో మరో అంశముంది. ఆర్థిక న్యాయం! మనం ఒకటి పొందాలంటే వేరొకటి కోల్పోవాలి అన్నది చక్కగా చిత్రీకరించారు. ఇక్కడ సైకలాజికల్-ఎమోషనల్-రిక్రియేషనల్ ఫీలింగ్స్‌కన్నా ప్రధానమైంది 'ఫైనాన్స్'!

డా॥ వి.నగేష్
ఇండియన్ ఎకాడమీ ఆఫ్ హిప్నాసిస్

కాదనకు" అంటూ పైబడింది.

ఆమె కన్నీళ్లకే కరిగానో, వెక్కినప్పుడు ఎగసిన ఎదకే దాసోహమయ్యానో గానీ ఆనాలోచితంగానే అరక్షణంలో ఆమె వద్దకు చేరాను. నిజానికి మాది సరైన జోడీ; అన్నిటా మేము సమ ఉజ్జీలమే. పాతికేళ్ళ క్రితం అయినా రాధాదేవితో ఇంత సుఖం పొందివుండను. రజనిలో వుండే కాముకత్వం, నీరసపడిన ప్రాణిని కూడా నిమిషాల్లో రసోద్రిక్తం చేయగల అనుభవం రాధాదేవి కెక్కడివి?

సాయంత్రం రాధాదేవి వచ్చేసరికి అలసి సొలసి, సొమ్మసిల్లి పడి వున్నాను. మనసులో అపరాధభావన సుడులు తిరుగుతోంది. ఎంత కాదనుకున్నా, రాధాదేవిని తృప్తి పరిచినందుకు నేను అనేక విధాల లాభపడుతున్నాను. లేకపోతే నాలాటి వాడికి ఈ యూరపు ట్రిప్పు కలలో కూడా సాధ్యమయ్యేనా? ఆమెకు తెలియకుండా రజనితో సుఖించడం న్యాయం కాదు. కానీ ఆమెకు చెబితే నన్ను అసహ్యించుకోదా? ఏమయినా సరే, చెప్పేసి, ఫలితాన్ని అనుభవిద్దామనుకున్నాను. అందుకే ఆనాడు మొదటిరౌండు అయ్యేక ఆలసట తీరేటప్పుడు చెప్పేశా.

"నిజంగానా! ఓహ్ కిషన్. నువ్వు నిజంగా కృష్ణుడంత గ్రేట్ లవర్‌వి. ఆ రజని తనంత తాను నీ

దగ్గరకు వచ్చింది కదా! రావు అది తనకు పూర్తిగా స్వంతం అనుకుంటున్నాడు. అది ఎవడినైనా చూసి నవ్వింది అంటే చాలు, వాణ్ని ఆ డిపార్ట్‌మెంటులోంచి మార్చేస్తాడు. నా మనస్సులో రావుమీద కసి, రజనిమీద అసూయ ఏదైనా వుంటే ఇవాళ ఎగిరిపోయాయి. మై హీ-మాన్, ఐ లవ్ యూ...." అంటూ ముద్దులతో ముంచెత్తివేసింది రాధ. నాకు ఆశ్చర్యం, ఊరట, ఆనందం అన్నీ ఒక్కసారే కలిగాయి.

మరుసటిరోజు కూడా రావుగారు, రాధాదేవి బంధువులింటికి భోజనానికి వెళ్లవలసి వచ్చింది. వాళ్ళు వెళ్ళిన మరుక్షణం రజని సిద్ధం. నా దగ్గిర పొందిన తృప్తీ, ఆనందంతో రావుగారిని మరింత సుఖపెట్టిందట. ఆయన మహా సంతోషించి వచ్చే సంవత్సరం అమెరికా ట్రిప్పుకు కూడా తననే తీసుకెళతానని ప్రామిస్ చేసాడుట. ఇక రజనికి పట్టపగ్గాల్లేవు.

మరుసటిరోజు మేం నలుగురం కలిసి లంచ్ చేయవలసివచ్చింది. రావుగారు నన్ను విడిగా పిల్చుకునివెళ్లాడు. సూటిగా విషయానికొచ్చేసాడు - "నువ్వూ, రజనీ కలుస్తున్నారని నాకు తెలుసు. భయపడకు, తను చెప్పలేదు.. నాకా మాత్రం తెలీదా? మేం బయటకెళ్ళిన రెండు రోజులూ రాత్రుళ్ళు రజని ప్రవర్తన చూసి అర్థం అయింది. మొదటిరాత్రి తెలియలేదు. రెస్టు బాగా తీసుకోవడం వలన కాబోలు అనుకున్నాను. మగవాడికి పదహారు నుంచి ఇరవై అయిదు ఏళ్ళ వయసు వరకేనయ్యా బిగి. ఆ తర్వాత నుండి క్రమంగా తగ్గిపోతుంది. కానీ ఆ వయస్సు.. జీవితంలో స్థిరపడడానికి తాపత్రయపడుతూ గడిపేస్తాం. స్థిరపడ్డాక ఎన్ని అవకాశాలు వచ్చినా ఏం లాభం! అన్నీ ఉడిగిపోతూంటే.... అందరికీ నీలాగ యవ్వనం, అవకాశాలు ఒకేసారి రావయ్యా!"

"సార్, మీరు వేళాకోళం చేయనక్కరలేదు. నా పొరపాట్లు నాకు తెలుసు. మీరే శిక్ష విధించినా అనుభవిస్తాను. కానీ ఒక్క విషయంమాత్రం మీరు నమ్మాలి. ఎవరి విషయంలోనైనా చొరవ తీసుకున్నది నేను కాదు."

"అబ్బబ్బ, నేను నిన్నేమీ అనడంలేదయ్యా మగడా, సరే ఉపోద్ఘాతం వదిలేసి డైరెక్టుగా విషయానికొచ్చేస్తాను. నేనూ, రాధా కలిసి చాలాకాలమయ్యింది. ఉద్రేకం చాలటం లేదు. నువ్వూ, రజనీ మా ఎదురుగుండా కలవాలి. అదే మాకు టానిక్!" ఆయన ఎంత గొప్ప బిజినెస్‌మన్‌యో నా కర్థమయింది. అసహజమైన సందర్భం. కానీ కాదనలేని పరిస్థితి. మధ్య వయసు దాటుతున్న దంపతులిద్దరికీ మేము లైవ్ బ్లూ ఫిల్మ్‌గా ఉపయోగపడ్డాం. తర్వాత మేం బయటకు నడిచాం.

మరుసటి రోజు ఉదయం రాధాదేవి రూముకు వచ్చింది. ముఖంలో ఒక కొత్తకాంతి కనబడుతోంది. వచ్చి నన్ను అక్కున చేర్చుకుని, ముద్దాడింది. నెమ్మదిగా సంభాషణ ప్రారంభించింది. "రాత్రీ రావూ, నేనూ ఒకరినొకరు 'రీడిస్కవర్' చేసుకున్నాం. నన్ను తృప్తిపరచగలనని తనపై తనకి ఇన్నాళ్ళకు విశ్వాసం కలిగింది. ఇన్నాళ్ళు నేను పాత రాధనే అనుకునేవాడుట. నేనూ తనతో బాటే పెద్దదాన్నయానని, శారీరకంగా కంటే మానసికంగా ఎక్కువ తృప్తి పొందగలవనీ అతను అర్థం చేసుకోలేకపోయాడు. నన్ను సంతృప్తి పరచలేననే కాంప్లెక్స్‌తో సెక్సువల్‌గా నాకు దూరం అయిపోయాడు. నిన్న మేమిద్దరం ఎంతో దగ్గరయ్యాం. నిజానికి రావు దగ్గిర ఎంతో సుఖంగా వుంటుంది. నిన్ను తక్కువ చేస్తున్నానని కాదు; నాకు తన దగ్గిర సుఖశాంతులు రెండూ దొరుకుతాయి.

"రావు తనకి రజని అవసరం యిక వుండదన్నాడు. రజని కూడా ఇండియాకు తిరిగి వెళ్ళిపోతానంటోంది. తనొక్కతే వెళ్ళడం ఎందుకు, యిక్కడ ఊళ్ళు చూడడం కూడా చాలా భాగం అయిపోయింది కాబట్టి, నువ్వు కూడా వెళ్ళిపోతావేమోనని ఇద్దరికీ కలిపి టిక్కెట్లు బుక్ చేసాను. నీ అభిప్రాయం ఏమిటి?"

నా అభిప్రాయం ఏముంటుంది? ఒక జిగోలోకు స్వంత అభిప్రాయం కూడా వుంటుందా?

(ఆంధ్రజ్యోతి వీక్లీ ఆగస్టు 1994)

———————————————— ఎమ్బీయస్ ప్రసాద్